క్లుప్తంగా

ఆటల్లో ఉత్సాహంగా పాల్గొనాలి

త్రిపురాంతకం: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో అంతా ఉత్సాహంగా పాల్గొనాలని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆట వస్తువుల కిట్లు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని డిసెంబర్ 15 నుంచి ఫ్రిబ్రవరి 3 వరకు నిర్వహిస్తుందన్నారు. ఎంపీడీఓ సాంబశివరావు, ఈఓఆర్డీ మురళీ మోహన్ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: క్రీడల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు నిర్వహిస్తున్నారని ఎంపీడీవో వైవీ నాగేశ్వరప్రసాద్ అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక పాఠశాలల్లో విద్యార్థులకు ఆయన అవగాహన కలిగించారు. ఒక్కో విద్యార్థి తమ తోటి ఐదుగురు స్నేహితులను క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించి మండలాన్ని అగ్రస్థానంలో ఉండేవిధంగా కృషి చేయాలని, ఈ మేరకు 1902కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఎంఈవో పి.ఆంజనేయులు, ప్రిన్సిపాల్స్ స్వరూప, తిరుమలదేవి, నాగప్రతాప్ పాల్గొన్నారు.

రైతులు పంట నమోదు చేయించుకోవాలి

గిద్దలూరు రూరల్: రైతులు పంటలను నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ సంచాలకులు డి.బాలాజీనాయక్ సూచించారు. మండలంలోని వెల్లుపల్లె గ్రామంలోని పప్పుశనగ పంటలను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతోందని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం పప్పుశనగ పంటలో లద్దెపురుగు ఉంటుందని, దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. టెక్నికల్ ఏఓ మహబూబ్‌బాషా, వ్యవసాయశాఖ సిబ్బంది, వీఆర్ఓ పాల్గొన్నారు.

అభివృద్ధికి బాటలు వేస్తున్న జగనన్న

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని, అటువంటి వ్యక్తిని తిరిగి సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని తమ్మడపల్లె సచివాలయం పరిధిలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబుల రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములునాయక్, సర్పంచ్ శివారెడ్డి, నాయకులు గాలి చిన్న శ్రీనివాసరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, బి.బాలచెన్నయ్య పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలకు ప్రభుత్వం కృషి


త్రిపురాంతకం: డాక్టర్ అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్, నాయకులు


మార్కాపురం : అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న సబ్ కలెక్టర్ సేథు మాధవన్


వీహెచ్‌ఆర్ కాలేజీలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వెన్నా హనుమారెడ్డి

● మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

త్రిపురాంతకం: అంబేడ్కర్ ఆశయాల కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక సద్భావన కోసం ఆయన అహర్నిశలూ కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందుతున్నాయన్నారు. ఈయన వెంట తహసీల్దార్ వి.కిరణ్, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు దగ్గుల గోపాల్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు రిబకమ్మ, పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం, సరళ ఉన్నారు.

కంభం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా షెడ్యూల్డు కులాల పరిరక్షణ సొసైటీ అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో, కందులాపురం కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, జెడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి, ఎంపీడీఓ ప్రసాద్‌బాబు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఏపీఓ ఏడుకొండలు, కో ఆప్షన్ సభ్యుడు సలీం, కమిటీ సభ్యులు లింగయ్య, రమేష్, సుభాష్, శ్రీనివాసులు, మస్తాన్, పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కందులాపురం సెంటర్‌లో ఎస్సై పులిరాజేష్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బేస్తవారిపేట: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, ఎమ్మార్పీస్ నియోజకవర్గ నాయకుడు బూదాల ఆనంద్‌లు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అంబేడ్కర్ ఆశయ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుల్ల చిన్న సుబ్బయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అంబేడ్కర్ విగ్రహానికి తహసీల్దార్ డీవీబీ వరకుమార్, ఎంపీడీఓ పార్వతి, ఎస్సై నరసింహారావు నివాళులర్పించారు. ఏబీఎం ప్రాథమిక పాఠశాలలో ఎస్సై నరసింహారావు, సరస్వతీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వినోద్‌కుమార్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. మండల ఉపాధ్యక్షుడు ఖాజామీయా, ఎంపీటీసీలు, నాయకులు, ఎమ్మార్పీస్, అంబేడ్కర్ ఆశయసాధన సమితి, మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్..అని ఎంపీపీ కందుల వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మరియదాసు అధ్యక్షతన బుధవారం బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల ఉపాధ్యక్షుడు ఎల్.రాములు, ఈవోఆర్డీ శరత్‌బాబు, కార్యదర్శి బాలునాయక్ పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: డాక్టర్ అంబేడ్కర్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సర్పంచ్ చిత్తూరి హారిక అన్నారు. అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని నటరాజ్ సెంటర్లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యదర్శి మోహనరావు, దూదేకుల దర్గయ్య, మాజీ ఎంపీపీ జోగి వెంకటనారాయణ పాల్గొన్నారు.

దర్శి: మండలంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీపీ సుధాఅచ్చయ్య, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలిముటి దేవప్రసాద్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్ భాషా, పట్టణ అధ్యక్షుడు కట్టెకోట హరీష్, రెడ్డి సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, నాయకులు మారం శ్రీనివాస రెడ్డి, అంకాల శ్రీను, గోవింద్ ప్రసాద్ నారాయణ పాల్గొన్నారు.

చందలూరు ఆరోగ్య కేంద్రంలో..

మెడికల్ అధికారి బ్లెస్సీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మెడికల్ అధికారి బ్లెస్సీ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. సీహెచ్ఓ దయామణి, హెచ్ఈఓ శ్రీనివాసులు, స్టాఫ్‌నర్స్ వాణి, సుభాషిణి, ఎస్సీ,ఎస్టీ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు మొండెం వసంతకుమార్ పాల్గొన్నారు.

దొనకొండ: గ్రామాల్లో కులగణన వేగవంతంగా చేపట్టి నివేదిక అందించాలని తహసీల్దార్ సువర్ణ తెలిపారు. స్థానిక వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయంలో బుధవారం సచివాలయ సిబ్బందికి అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఎంఈఓ ఎస్.సాంబశివరావు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, వైకేపీ ఏపీఎం జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశాల మేరకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక అటవీశాఖ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీబొమ్మ సెంటర్‌లోని అంబేడ్కర్ పార్కులోని విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు డాక్టర్ భూమా నరసింహారెడ్డి, సచివాలయం కన్వీనర్ ఈశ్వర్‌నాయుడు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి అన్నారు. బుధవారం అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, టీవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు చేదూరి కన్న, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ కె.జయరావు, కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు మేడగం వెంకటరెడ్డి, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, పెద్దకాపు వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, ఏకుల ముసలారెడ్డి, టి.రాంబాబు పాల్గొన్నారు.

రాచర్ల: భారత రాజ్యాంగా నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాకిరణం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ షేక్ ఖాశింబీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. ఎంపీడీవో కవితా చౌదరి, ఎంఈవో గిరిధర్‌శర్మ, వైఎస్సార్ సీపీ నాయకుడు పగడాల శ్రీరంగంపాల్గొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వర్లు అన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో భారత రాజ్యాంగా నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాకిరణం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్ఐ జాఫువా, మండల సర్వేయర్ షేక్ .సిలార్‌సాహెబ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

మార్కాపురం టౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని సబ్‌కలెక్టర్ సేథుమాధవన్ పేర్కొన్నారు. అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి ఘనంగా నివాళులర్పించారు. కార్యాలయ ఏఓతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక వీహెచ్‌ఆర్ కళాశాలలో ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యుడు వెన్నా హనుమారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా ఈశ్వరన్, సిబ్బంది పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్లు సిరాజ్, కొత్త కృష్ణ, హర్షిత, కరీముల్లా, వార్డు ఇన్‌ఛార్జిలు ఉత్తమ్‌కుమార్, కరీంబాషా, బూదాల సతీష్,కూరాటి చెన్నకేశవులు, బూదాల గురవయ్య, రోజ్‌పవన్ తదితరులు పాల్గొన్నారు. పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. కేవీపీఎస్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోర్టు సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ఉపాధ్యక్షులు జి.బాల నాగయ్య, నాయకులు నాగరాజు, కాశయ్య, రమేష్, స్టీఫెన్, విక్టర్, ఎంపీజే నాయకులు అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ తోట చందన, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఓ ఖాదర్, వి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీడీఓ ఎస్ నరసింహులు, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పొదిలిరూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి ఎంఈఓ ఎం. శ్రీనివాసరెడ్డి, మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు కాకునూరి యలమందారెడ్డి, బండి అశోక్ నివాళులర్పించారు. కంభాలపాడు, ఉప్పలపాడు గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నరదిమ్మె శ్రీనివాసరెడ్డి, ఎద్దు నగేష్, కొండయ్య, హజరత్ తదితరులు పాల్గొన్నారు.


దర్శి: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు


బేస్తవారిపేట: అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ


గిద్దలూరు: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


యర్రగొండపాలెం: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ముమ్మరంగా పంట నష్టం అంచనా

మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పశ్చిమ ప్రకాశంలో నీట మునిగిన పంటలను వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టం అంచనాలు రూపొందిస్తున్నారు. పంట చేలల్లో నిల్వ ఉన్న నీటిని తక్షణమే బయటకు పంపేలా రైతులకు సూచనలిస్తున్నారు. ఆకుమచ్చ, బూజు తెగులు లాంటివి ఆశించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తున్నారు.

కొనకనమిట్ల: మండలంలోని పలు గ్రామాల్లో మిర్చి, జొన్న, పప్పు శనగ, మినుము, పొగాకు పంటలు నీట మునిగాయి. ఏఓ ప్రసన్న రంగ లక్ష్మి పొలాలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు అందించారు. మిర్చి, బొప్పాయి పంటలను హెచ్ఓ రమేష్ పరిశీలించి సస్యరక్షణ చర్యలను వివరించారు. మిర్చిలో నిల్వ ఉన్న నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపి, అంతర సేద్యం చేయాలని చెప్పారు. సందేహాలు ఉన్న వారు తననుగానీ, స్థానిక ఆర్బీకేలో సిబ్బందినిగానీ సంప్రదించాలని సూచించారు.

పొదిలి రూరల్: మిచాంగ్ తుఫాను ప్రభావంతో పొదిలి మండలంలో 1695 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయాధికారి ఎస్‌కే జైనులాబ్దిన్ తెలిపారు. బుధవారం ఏలూరు, కుంచేపల్లి, ఉప్పలపాడు, ఆముదాలపల్లి, అన్నవరం గ్రామాల్లో వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు సూచనలిచ్చారు.

శనగ సాగుకు వర్షం అనుకూలం

మార్కాపురం రూరల్: మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షం మార్కాపురం మండలంలో శనగ సాగుకు అనుకూలంగా ఉంటుందని ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చింతగుంట్ల, ఎల్‌బీఎస్ నగర్, తిప్పాయపాలెం గ్రామాల్లో పొలాలను ఏఓ పరిశీలించారు. వాలిపోయిన మిరప మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి చుట్టూ మట్టితో కప్పాలని చెప్పారు. ఆయన వెంట ఆర్బీకే సిబ్బంది ఉన్నారు.

పుల్లలచెరువు: తుఫాన్ ప్రభావంతో సోమ, మంగళవారాల్లో వీచిన ఈదురు గాలులు, వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో చేతికి వచ్చిన పంటలకు తీవ్రంగా నష్టం జరిగింది. పలు గ్రామాల్లో కాపునకు వచ్చిన మిర్చి తోటల్లో మొక్కలు నెలకొరగడం, చెట్లు నీట మునగడం తో పాటు వరి పంట పూర్తిగా దెబ్బతింది. మొక్క జొన్న పంట కూడా పూర్తిగా నేల రాలిపోయింది. లక్షల రూపాలయల మేరకు నష్టం జరిగినట్లు రైతులు వాపోతున్నారు. గ్రామాల్లో అధికారులు పర్యటించి నష్టం అంచనాలు వేసి అధికారులకు తెలియజేయాలని రైతులు కోరుతున్నారు.


పుల్లల చెరువు: మానేపల్లిలో నేలరాలిన వరిపంట

పెద్దదోర్నాల: మండల పరిధిలోని పెద్దబొమ్మలాపురంలో తుఫాన్ బీభత్సం సృష్టించింది. మంగళవారం భారీగా వీచిన గాలులకు గ్రామంలో సాగు చేస్తున్న అరటి, పొగాకు పంటలు నేలకూలాయి. సుమారు 50 ఎకరాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతులు వాపోతున్నారు. మంగళవారం వీచిన గాలీ, వాన తీవ్రతకు గ్రామంలోని రైతులు గాలి శ్రీనివాసరెడ్డి, కిక్కురు నారాయణరెడ్డి, కిక్కురు ఆంజనేయరెడ్డితో పాటు పలువురు రైతుల పంటలు నష్టపోయినట్లు రైతులు పేర్కొంటున్నారు.

కూలిన మట్టిమిద్దె

కంభం: రెండు రోజులుగా కురిసిన వర్షానికి స్థానిక కంభం పంచాయతీ పరిధి ఎస్‌పీజీ పాలెంలో బుధవారం శీలం అన్నమ్మకు చెందిన మట్టిమిద్దె కూలింది. అన్నమ్మ గురువారం కూలి పనికి వెళ్లగా మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఆమె మిద్దె కూలింది. వంట సామగ్రి, బట్టలు, ఇతర వస్తువులపై దంతెలు, మట్టి పడటంతో అవి పూర్తిగా ధ్వంసమయ్యాయి. సుమారు లక్ష రుపాయల వరకు నష్టం వాటిల్లిందని, తనకు నష్టపరిహారం ఇప్పించాలని బాధితురాలు వాపోయింది.

కుప్పకూలిన అరటి తోటలు

దర్శి: మండలంలో మంగళవారం సాయంత్రం వీచిన గాలులకు మండలంలోని ఎర్రోబనపల్లి, గణేశ్వరపురం గ్రామాల్లో అరటి తోటలు, వరి పంటలు, పొగాకు పంటలు నేలకొరిగాయి. మండలంలోని ఎర్రోబనపల్లిలో వెలుతుర్ల వీర రత్నారెడ్డికి చెందిన మూడెకరాల్లో కోతకు వచ్చిన అరటి తోట పూర్తిగా గాలికి నేల మట్టమైంది. పొలం రూ.60 వేలకు కౌలుకు తీసుకుని 3750 మొక్కలు నాటారు. తోటకు ఇప్పటి వరకు మూడు లక్షలు వరకు ఖర్చు చేశారు. రెండు వందల గెలలు మాత్రమే అమ్మానని, మూడు వేల ఐదు వందల గెలలు పూర్తిగా నేల మట్టమయ్యాయని సుమారు ఐదు లక్షల విలువైన పంట నేల పాలైందని రత్నారెడ్డి వాపోయారు. తనకు చెందిన రెండు ఎకరాల మిరప కూడా దెబ్బతిందని చెప్పారు.


నేలకూలిన అరటి చెట్లు

గణేశ్వరపురంలో..

పంది అంజయ్యకు చెందిన రెండు ఎకరాల్లో పంట 2200 మొక్కలు పూర్తిగా నేల మట్టమైంది. మరో 20 రోజుల్లో కోతకు వస్తాయని ఆశతో ఉన్న తరుణంలో తుఫాన్ తమను పూర్తిగా నష్టపరిచిందని వాపోయారు. ఇప్పటి వరకు రూ.1.60 లక్షలు ఖర్చు చేశానని, రూపాయి కూడా చేతికి రాలేదని రైతు వాపోతున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో మండలంలో దెబ్బతిన్న పంటలను జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి బుధవారం పరిశీలించారు. తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో వరి, అరటి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. కొత్తపాలెం గ్రామంలో కోటా సుబ్బారెడ్డికి చెందిన నాలుగు ఎకరాల అరటి తోట పూర్తిగా దెబ్బతినడం జెడ్పీటీసీ అరటి తోటను పరిశీలించారు. ఆరు లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయారు. రైతులు అధైర్య పడొద్దని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు మండలంలో పర్యటించి నష్టపోయిన రైతులకు భరోసా కల్పించాలని కోరారు.

ముండ్లమూరు: తుఫాన్ ప్రభావంతో రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు వాగులు పొంగిపొర్లాయి. ప్రధానంగా దర్శి–అద్దంకి ప్రధాన రహదారిలో వేంపాడు వద్ద చిలకలేరు మంగళవారం అర్ధరాత్రి నుంచి ఉధృతంగా ప్రవహిస్తుండంతో వాహనదారులు నానా ఇబ్బందులు పడ్డారు. చిలకలేరు వద్ద ఎస్ఐ కృష్ణయ్య తన సిబ్బందితో పహారా ఏర్పాటు చేసి ఇరువైపులా సిబ్బందిని అప్రమత్తం చేయడంతో ఎవరికి ఎలాంటి నష్టం కలగలేదు. తుఫాన్ ప్రభావంతో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు పడడంతో అరటి, మొక్కజొన్న, మిరప, కంది, పొగాకు, వరి పంటలు నీట మునిగి దెబ్బతిన్నాయి. పసుపుగల్లులో అరటి తోట సగానికి విరిగి పడటంతో నష్టం వాటిల్లింది. మండలంలో తుఫాన్ ధాటికి 11కేవీ విద్యుత్ లైన్లు దెబ్బతినడంతో రెండ రోజులు విద్యుత్ సరఫరా నిలిచింది. ఏఈ వీరబ్రహ్మం సిబ్బందిని అప్రమత్తం చేసి దెబ్బతిన్న విద్యుత్‌లైన్‌లను పునరుద్ధరించడంతో మధ్యాహ్నం అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయగలిగారు.


గొట్లగట్టులో పంటలు పరిశీలిస్తున్న ఏఓ


దొనకొండ: తుఫాన్ ప్రభావంతో మండలంలోని గ్రామాల్లో కురిసిన వర్షాలకు పంటలకు నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ బుధవారం పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి, మిరప, కంది పంటలను పరిశీలించారు. రైతులకు సూచన, సలహాలందించారు. తుఫాన్ ప్రభావంతో మండలంలో ఎలాంటి నష్టం జరగలేదని, కొద్దిమేర వరి, మిరప పంటలు నేలకు ఒరిగాయని, దాని వలన రైతులకు ఇబ్బంది లేదని ఆయన తెలిపారు.

కురిచేడు: రెండు రోజులుగా కురిసిన మిచాంగ్ తుఫాను ధాటికి అన్నదాత విలవిల్లాడాడు. మండలంలో సాగు చేసిన కందిపంట నేలవాలింది. పొగాకు పందిర్లు కుప్పకూలాయి. పొగాకు మొత్తం తడిసిపోయి నష్టం వాటిల్లింది. పొగతోటలు నేలవాలాయి. మడ్డికారిపోయి రంగు, తూకం రాకుండా లేసు వస్తుందని రైతులు వాపోతున్నారు. మిరప పంట నేలవాలి కాయలు నేలరాలాయి. బోర్లకింద సాగు చేసిన వరిపంట నీటిలో తేలియాడుతుంది. లేత పొగాకు, మిరప పంటలకు ఇబ్బంది లేదని, వాటికి మేలే జరుగుతుందని, ముందుగా సాగు చేసినపొగాకు పంట, మిరప ,వరి పంట దెబ్బతిన్నట్లు రైతులు పేర్కొన్నారు.

కురిచేడు: మిచాంగ్ తుఫాను ప్రభావంతో మండలంలో దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి కోరారు. మండలంలోని కల్లూరు, ఆవులమంద, పడమరనాయుడుపాలెం, పడమరవీరాయపాలెం, పడమర గంగవరం, బోధనంపాడు, పొట్లపాడు, గంగదొనకొండ, ఎస్ఎస్పీ అగ్రహారం తదితర గ్రామాల్లో పొగాకు, మిరప పంటలు దెబ్బతిన్నాయని, వరిపంట, మొక్కజొన్న, కంది పంటలు నేలకొరిగాయని, పంట ఎక్కువగా తడిసి పాడైపోతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ అధికారులు ఎటువంటి వివక్షకు తావులేకుండా నష్టపోయిన ప్రతి ఎకరా నమోదు చేసి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.


నేలవాలిన కందిపంట


తాళ్లూరు: కొత్తపాలెంలో అరటి తోటను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ మారం


అన్నవరంలో నేలవాలిన వరిని పరిశీలిస్తున్న ఏఓ


మార్కాపురం : మిరప పంటను పరిశీలిస్తున్న ఏఓ శ్రీనివాసులు


కంభంలో కూలిన మట్టిమిద్దె

వైభవంగా విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఉత్సవాలు


ఉత్సవాల్లో పాల్గొన్న మహిళా భక్తులు


పొదిలి: స్థానిక విశ్వనాథపురం(కొత్తూరు)లో రామాలయాన్ని పునర్నిర్మించడంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పూర్వం పేరూరి రామకృష్ణయ్య, సీతమ్మ దంపతులు నిర్మించిన ఈ ఆలయం జీర్ణావస్థకు చేరుకోవడంతో వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ వేంపాటి పోలిరెడ్డి, రమణమ్మ దంపతులు లక్షల రూపాయలు వెచ్చించి పునర్నిర్మించారు. బుధవారం సీతారామచంద్రస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ, విమాన శిఖర, ధ్వజ స్తంభ, కుంభాభిషేక మహోత్సవాలు వైభవంగా సాగాయి. గ్రామ సమారాధన, శాంతి కళ్యాణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి ఉత్సవాల్లో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొని ఉత్సవాలను తిలకించారు. పూజా కార్యక్రమాలను గూడా సాయిరాం శర్మ బృందం, అర్చకుడు కొత్రా వెంకట నరసింహయ్య నిర్వహించారు.


ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న దాత పోలిరెడ్డి

సంక్షేమ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించండి

మార్కాపురం టౌన్: రాష్ట్ర ప్రజలకు మరోసారి మంచిచేసేందుకు జగనన్నను మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకష్ణ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని 12వ సచివాలయం పరిధిలోని 20, 21 వార్డుల్లో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.34.65 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇస్మాయిల్, డీఈ సుబానీ, కౌన్సిలర్లు కరీముల్లా, నాసర్‌వలి, ఇన్‌ఛార్జిలు మహమ్మద్, జేసీఎస్ కన్వీనర్ రవిచంద్ర, మెప్మా సీఈఓ ఎలిషా తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని వాగుమడుగు సచివాలయ పరిధిలో సంక్షేమం, అభివృద్ధి పనులకు రూ.26 కోట్లు వెచ్చించినట్లు ఎంపీపీ మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ ఏడుకొండలు పేర్కొన్నారు. సంక్షేమ పట్టికను, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి జనార్ద న్, జేసీఎస్ కన్వీనర్ సూరవరపు పెద వెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, గనివానిపాడు సర్పంచ్ పాలూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ నాయకులు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


మార్కాపురంలో సంక్షేమ లబ్ధి బ్రోచర్ ఆవిష్కరిస్తున్న చైర్మన్

విద్యుత్ లైన్లకు మరమ్మతులు

దర్శి: దర్శిలో విద్యుత్ అంతరాయం పేరుతో బుధవారం సాక్షి దినపత్రికలో ప్రచురించిన కథనానికి విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడారు. సోమవారం నుంచి మండలంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మంగళవారం సాయంత్రం వరకు కూడా విద్యుత్ సరఫరా కాలేదు. బుదవారం ఉదయం చకచకా పనులు పూర్తి చేసి అన్నీ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అందించారు.